SCAN ME

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

హైదరాబాద్‌లో టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ 2




| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 29 | గురువారం, 18 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 29 | THURSDAY, JUNE 18, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |




# ఇండియాకు అమెరికా అండ

## మోడీ ప్రధానిగా ఉన్నంతకాలం తమ సాయం అందుతుంది

- మోడీ కలిన వాణిజ్య చర్చాకర్త: ట్రంప్
- హోర్ముజ్‌లో భారత నావికుల మృతిపై దిగ్భ్రాంతి
- భారత నావికుల భద్రత మాకు కీలకం: మోదీ
- సంక్షోభాలు తలెత్తినా వాణిజ్యం ఆగొద్దు!
- జీ7, భారత్, గ్లోబల్ సౌత్ దేశాలతో 'ఇంపాక్ట్' వేదికను ఏర్పాటు చేయాలి.. జీ7 సదస్సులో మోదీ
- భారత్ అభివృద్ధి చెందితే ప్రపంచంలో 6వ వంతు
- జనాభా అభివృద్ధి చెందినట్టేనని వ్యాఖ్య
- 4దేశాల అధినేతలు, ఈయూ నేతలతో భేటీ




**న్యూఢిల్లీ, జూన్ 17:** భారత్‌పైగానీ, ప్రధాని మోదీపైగానీ దాడి జరిగితే సహాయం చేయడానికి అమెరికా వస్తుందని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. తాను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం భారత్‌కు శ్వేతసౌధంలో ఒక గొప్ప మిత్రుడు ఉన్నట్టేనని చెప్పారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై ప్రతిష్టంభన, సుంకాల విధింపు, ఇటీవల హోర్ముజ్‌లో అమెరికా దాడుల్లో ముగ్గురు భారతీయులు మరణించడం వంటి ఘటనలతో.. ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణిస్తున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఫ్రాన్స్‌లోని ఏవియాన్ పట్టణంలో జరుగుతున్న జీ7 సదస్సు నేపథ్యంలో ప్రధాని మోదీ, ట్రంప్ సమావేశమై చర్చించారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. "భారత్, అమెరికా మధ్య గొప్ప సంబంధాలు ఉన్నాయి. ఒకవేళ భారత్‌పై దాడి జరిగితే.. మేం వారికి సహాయం చేయడానికి వస్తాం. ఒకవేళ ఎవరైనా ఆయన (మోదీ)పై దాడి చేస్తే.. మేం ఆయనకు అండగా వస్తాం.. మోదీ నాయకుడిగా ఉన్నంతకాలం భారత్‌పై ఎవరైనా దాడి చేస్తే.. మేం సహాయం చేయడానికి వస్తాం" అని మిగతా 2లో..



# రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదుల్లోనే..

## విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యం ఇస్తున్నాం

- బడ్జెట్‌లో 8.5% కేటాయిస్తున్నాం
- ప్రభుత్వ పాఠశాలలపై నేటికీ తల్లిదండ్రుల్లో సందేహాలు
- వాటిని తొలగించేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు
- నాణ్యమైన విద్యతోనే అసమానతలు దూరం
- కులాల అడ్డుగోడలు కూల్చేందుకు అన్ని వర్గాల విద్యార్థులకు కలిపి అంతర్జాతీయ స్థాయి స్కూళ్లు
- క్రీడలకు ప్రోత్సాహం, ఉద్యోగ నైపుణ్యాల శిక్షణ: సీఎం
- ఆరుట్లలో 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ప్రారంభం

**రంగారెడ్డి, జూన్ 17 (వార్త వేదిక సూర్య):**



తెలంగాణ భవిష్యత్తు, రాష్ట్ర పునర్నిర్మాణం అద్దాల మేడల్లోనో... రంగుల గోడల్లోనో లేదని, తరగతి గదుల్లోనే ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అందుకే విద్యారంగానికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో 8.5 శాతం (రూ.27 వేల కోట్లు) విద్యారంగానికే ఖర్చు చేస్తున్నామని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో రూ.15 కోట్ల వ్యయంతో నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం బుధవారం ప్రారంభించారు. 'పాఠశాలలో అల్పాహారం' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. 'విద్యారంగంపై పెట్టేది ఖర్చు కాదు, భవిష్యత్తు పెట్టుబడి అని మేం సంపూర్ణంగా విశ్వసిస్తున్నాం. కానీ, ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలు వెళ్తే సరైన చదువురాదని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకవనే అనుమానాలు ఇప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఉన్నాయి. వీటిని తొలగించి తల్లిదండ్రుల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకే తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ నుంచి డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్‌లను, ఈ రాష్ట్రాన్ని ఏలే నాయకులను తయారు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలను పునరుద్ధరించటం కోసం విద్యాకమిషన్ ఏర్పాటు చేసి చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామన్నారు. ఆయన దేశమంతా పర్యటించటమేగాక ఇతర దేశాల్లోని విద్యావ్యవస్థలను కూడా అధ్యయనం చేసి ప్రభుత్వానికి ఒక నివేదిక అందించారని చెప్పారు. ఆ సూచనల మేరకు అన్ని హంగులతో పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామని సీఎం వెల్లడించారు. విద్యనే ఆత్మగౌరవం, ఆయుధం అన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తున్నామన్నారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదని, సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని సీఎం ఉద్ఘాటించారు. ఆరుట్లలో అన్ని వసతులతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన మిగతా 2లో..

# అభిమాని చెంతకు..



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మానవత్వం చాటుకున్నారు. అరుదైన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమైన తన అభిమాని పొనుగంటి నిరంజన్(17) కోసం బుధవారం హనుమకొండ వచ్చారు. పవన్ కల్యాణ్‌ను ఒక్కసారైనా ప్రత్యక్షంగా కలవాలనే నిరంజన్ ఆకాంక్షను వీడియోల ద్వారా తెలుసుకున్న జనసేనాని ఆ కోరికను నెరవేర్చారు.

- హనుమకొండలో అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాలుడు నిరంజన్‌కు
- జనసేనాని పవన్ కల్యాణ్ పరామర్శ
- ఆరోగ్య స్థితి చూసి కంటతడి.. వైద్య ఖర్చులకు లక్ష సాయం
- నిరంజన్ తల్లిదండ్రులకు క్యాంటీన్, ఇంటి ఏర్పాటుకు హామీ

2 లో..



# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- వారు ఆర్థికంగా ఎదగాలన్న దిశగా కృషి
- పేదలు సన్నబియ్యం తినాలి.. రైతులు ఆర్థికంగా ఎదగాలి
- సన్నరకాలను పండించేలా రైతు కమిషన్ సిఫారసు
- కేబినేట్ సబ్ కమిటీలో చర్చించినట్లు భట్టి విక్రమార్క వెల్లడి

2 లో..



# సంక్షేమం లేదు.. అంతా సంక్షోభమే

## దండుపాళ్యం బ్యాచ్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది

- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి సున్నా
- ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కెసిఆర్ మళ్లీ సిఎం
- సర్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- పాలేరు నియోజకవర్గ బూత్ కార్యకర్తల భేటీలో కెటిఆర్



**ఖమ్మం, జూన్ 17 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో సంక్షేమం లేదని.. ఎక్కడ చూసినా కూల్చివేతలే అని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని ఆయన విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అయితే ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారంటూ దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటించారు. పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో బూత్‌లెవల్ కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ మిగతా 2లో..

# సైబర్ నేరస్థులు పరాన్నజీవులు

- ప్రజలను మోసగించే వారు సమాజానికి చేటు
- అలాంటివారు జైల్లో ఉండడమే కరెక్ట్.. బెయిల్ ఇచ్చే ప్రసక్తే లేదు
- ఈ తరహా ఘటనలు దేశ ఆర్థిక భద్రతకూ ముప్పే
- సైబర్ ఫ్రాడ్ కేసుపై సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జూన్ 17:** సైబర్ నేరస్థులు అమాయక ప్రజలను మోసంచేసి కోట్లాది రూపాయలు కాజేసే పరాన్నజీవులని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి నేరాలకు పాల్పడుతున్న వారిపై చట్టాలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఈ మేరకు ఓ సైబర్ ఫ్రాడ్ కేసులో నిందితుడికి బెయిల్ నిరాకరించి, ఆ పిటిషన్‌ను తిరస్కరిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది న్యాయస్థానం.ఈ పిటిషన్ విచారణ సందర్భంగా.. సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం సైబర్ నేరాలపై పెరుగుతున్న ముప్పుపై ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజలను ఆకర్షించి భారీ లాభాలొస్తాయని నమ్మబలికి వారిని మోసగించే వ్యక్తులు సమాజానికి మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం 18 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 29
Follow:

# సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదకరమంది. 'విరు పరాన్నజీవులు.. పెట్టుబడిదారుల నుంచి డబ్బు తీసుకుని మోసం చేస్తున్నారు. విలాంటి వారు జైల్లో ఉండటమే సమాజానికి శ్రేయస్కరం. సైబర్ నేరస్థుల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలి. ఇలాంటి నేరాలు ఎప్పుడూ పాన్ ఇండియా స్థాయిలో జరుగుతూ ఉంటాయి. గుజరాత్‌లో ఒకరు, ఆ తర్వాత ముంబై మరొకరి నుంచి.. ఇలా అందరి నుంచి డబ్బులు వసూలు చేస్తారు' అని ధర్మాసనం పేర్కొంది. సందర్భంగా కోర్టుకు అందించిన వివరాలను ప్రస్తావిస్తూ.. గతేడాది చివరి నాటికి దేశంలో డిజిటల్ మోసాల కారణంగా రూ.3 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు పేర్కొంది న్యాయస్థానం. సైబర్ నేరాల తీవ్రతను ఇది విస్పష్టంగా తెలియజేస్తోందని వ్యాఖ్యానించింది. కాగా.. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఎౕఅఖీః) గణాంకాల ప్రకారం.. 2021 నుంచి 2023 మధ్య సుమారు 63 శాతం సైబర్ మోసాలు పెరగడంతో కేసుల సంఖ్య 86 వేల మార్కును దాటింది. వీటిలో కర్ణాటక తొలి స్థానంలో ఉండగా.. తెలంగాణ, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

# హైదరాబాద్‌లో టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్

హైదరాబాద్, జూన్ 17 (వార్త వేదిక సూర్య):

ప్రముఖ విద్యుత్ కార్ల తయారీ సంస్థ టెస్లా హైదరాబాద్‌లో తొలి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. మాదాపూర్ లోని హైటెక్‌సిటీలో దీన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ టెస్లా 2026 మోడల్ వై ప్రీమియమ్ రేర్ వీల్ డ్రైవ్, మోడల్ వై ఎల్ వాహనాలను వినియోగదారులు పరిశీలించొచ్చని టెస్లా వెల్లడించింది. టెస్లాలో వాడుతన్న సాంకేతికత, భద్రతా ఫీచర్లు, వాహన పనితీరును పరిశీలించవచ్చని పేర్కొంది. దీంతో పాటు బొల్లారం పారిశ్రామిక వాడలో డెలివరీ, విక్రయానంతర సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. బెంగళూరు, ముంబయి, ఢిల్లీ, గురుగ్రామ్‌లో ఇప్పటికే టెస్లా ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను నెలకొల్పగా.. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ భారత్‌లో ఐదోది కావడం విశేషం.

# రాష్ట్ర భవిష్యత్తు తరగతి గదుల్లోనే..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ను రాష్ట్రంలోని 27 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అంకితం ఇస్తున్నామని సీఎం ప్రకటించారు. రాష్ట్రాన్ని విద్యారంగంలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.



## కులాల అడ్డుగోడలు కూలగొడదాం

'గతంలో ప్రభుత్వాలు తెలిసో తెలియకో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర వర్గాల విద్యార్థులకు వేర్వేరుగా రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లు నిర్మించాయి. దీనివల్ల విద్యార్థుల మధ్య కులాల గోడలు కట్టినట్లయ్యింది. కులనిర్మూలన జరగాలంటే ఈ అడ్డుగోడలను కూల్చాల్సిన అవసరం ఉంది. అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది. అందుకే యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు, పబ్లిక్ స్కూళ్లలో అన్ని వర్గాల విద్యార్థులకు సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యనందించే ఏర్పాట్లు చేస్తున్నాం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో చదవడం చిన్నతనంగా భావించవద్దని సీఎం హితవు పలికారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివితే ఐఏఎస్, కాదు.. దేశ ప్రధాని కూడా కావచ్చన్నారు. తాను కూడా ప్రభుత్వ స్కూల్‌లోనే చదువుకున్నానని, రాజకీయాల్లోకి వచ్చి 17 ఏళ్లు తిరగక ముందే రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యానన్నారు. పీవీ నరసింహారావు, జైపాల్‌రెడ్డి, మర్రి చెన్నారెడ్డి తదితర నేతలందరూ ప్రభుత్వ స్కూళ్లలో చదివిన వారేనన్నారు. చదువుకే పరిమితం కాకుండా నైపుణ్యాలపై (స్కిల్స్‌పై) కూడా విద్యార్థులు దృష్టిపెట్టాలని, వృత్తి నైపుణ్యం ఉన్న వారికే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. అందుకే ఫ్యూచర్‌సిటీలో స్కిల్ యూనివర్సిటీని నిర్మిస్తున్నామని, దీనిని ఈ ఏడాది డిసెంబరు 9వ తేదీన ప్రారంభిస్తున్నట్లు సీఎం తెలిపారు. ఆరుట్ల పబ్లిక్ స్కూల్‌లో 1814 మంది పిల్లలు చదువుతున్నారని, 'అడ్మిషన్లు పూర్తయ్యాయి.. కొత్తవారిని తీసుకోవటం లేదు' అని స్కూల్ బయట బోర్డు పెట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ.. పాఠశాలపై తల్లిదండ్రులు, విద్యార్థుల్లో నెలకొన్న నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది అంకితభావాన్ని అభినందిస్తున్నానని సీఎం చెప్పారు.

## ఆరుట్లకు గొప్ప చరిత్ర

తన సొంత మండలంలో కూడా పబ్లిక్ స్కూల్‌ను నిర్మించినా, తాను ఇక్కడకు వచ్చి ప్రారంభించడానికి కారణం.. ఆరుట్ల గ్రామానికి ఉన్న చరిత్ర అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన రామచంద్రారెడ్డి, కమలాదేవి తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని ఆదర్శంగా నిలిచారన్నారు. తమ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని.. 140 కోట్ల జనం ఉన్న మన దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క గోల్డ్‌మెడల్ రాకపోవటం తలదించుకునే పరిస్థితి అని సీఎం చెప్పారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీనీ పీపీపీ పద్ధతిలో నిర్మిస్తున్నామన్నారు. ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్‌కు తీసుకొస్తే దానిపై కూడా విమర్శలు చేసే కుసంస్కారులు ప్రతిపక్షంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. మెస్సీ ఎమైనా డ్రగ్స్ మాఫియా నడుపుతున్నాడా? బ్యాంకులు కొల్లగొట్టాడా? ప్రాజెక్టులు కట్టి కూల్చాడా? ఎందుకు మీకు అంత కడుపు మంట? అని ప్రశ్నించారు. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు, కిట్‌లు ఇచ్చేందుకు టెండర్లు పిలిస్తే దానిపై కూడా రాద్ధాంతం చేస్తున్నారని సీఎం విమర్శించారు. రూ.685 కోట్లతో టెండర్లు పిలిచామని, దీంట్లో రూ.3వేల కోట్ల స్కామ్ జరిగిందని చదువుకున్న ఒకాయన అంటున్నారని.. ఇది ఎలా సాధ్యమని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. భవిష్యత్ తరాల కోసం విద్యావ్యవస్థను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం పబ్లిక్ పాఠశాలలను నిర్మించటం హర్షణీయమని ఆకునూరి మురళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి ఫుట్‌బాల్ ఆడిన సీఎం

ఆరుట్ల పబ్లిక్ స్కూల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి విద్యార్థులతో ముచ్చటించారు. అల్పాహారం సందర్భంగా తన పక్కన కూర్చున్న 7వ తరగతి విద్యార్థి శ్రీనాథ్‌తో మాట్లాడుతూ.. బ్రేక్‌ఫాస్ట్ ఎలా ఉంది? మీ టీచర్లు ఎలా బోధిస్తున్నారు? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రీప్రైమరీ స్కూల్‌ను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. పబ్లిక్‌స్కూల్‌లోని తరగతి గదులు, ప్రయోగశాలలను పరిశీలించారు. డ్యాన్స్, మ్యూజిక్ రూమ్‌ను సందర్శించారు. విద్యార్థులతో కలిసి గిటార్ వాయించారు. ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో విద్యార్థులతో కొద్దిసేపు ఫుట్‌బాల్ ఆడి గోల్స్ కొట్టారు.



# సిఎంతో ఈషాసింగ్ భేటీ

హైదరాబాద్, జూన్ 17 (వార్త వేదిక సూర్య):

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ క్రీడాకారిణి, అర్జున అవార్డు గ్రహీత ఈషా సింగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల జరిగిన ఐఎసఎసఎఫ్ వరల్డ్ కప్ (రైఫిల్/పిస్టల్) ౨౦౨౬ పోటీల్లో స్వర్ణం సాధించి ప్రపంచ రికార్డు కైవసం చేసుకున్న నేపథ్యంలో ఈషా సింగ్ ని సిఎం రేవంత్ అభినందించి, సత్కరించారు.



# సంక్షేమం లేదు.. అంతా సంక్షోభమే

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు కోరుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వచ్చేది బీఆరఎస్ ప్రభుత్వమేనని, తిరిగి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయం సంక్షోభంలోకి పోతే పట్టించుకున్న దిక్కు లేదని కేటీఆర్ విమర్శించారు. ఆర్థిక మంత్రి కవిషన్లకు అక్రమాలకు అంతం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని.. వారికి కనీసం యరియా ఇచ్చే పరిస్థితి లేదని మాజీ మంత్రి అన్నారు. కేసీఆర్ చేసిన అప్పు..కాళేశ్వరం, భక్తరామదాసు, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమని స్పష్టం చేశారు. పేద విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బూత్‌ల వారీగా బలమైన కార్యకర్తల నిర్మాణం జరగాలని కేటీఆర్ అన్నారు. సర్ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని.. దేశంలో ఇప్పటికి 13 సార్లు జరిగిందని.. ఇప్పుడు 14వ సారి అని తెలిపారు. సర్‌ను పట్టించుకోక పోతే నష్టం తప్పదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల25 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి బూత్‌లో బీఆరఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు. ఇది చాలా కీలకమైన సమయమని, ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలన్నారు. 'నిజాయతీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ ఈరోజు 100 సీట్లతో గెలుస్తారు.. నిజాయతీగా గెలవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలి' అంటూ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా జిల్లా ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. దాచుకోవడం దోచుకోవడం తప్ప జిల్లా అభివృద్ధికి వారు పాటుపడిందేమి లేదని స్వార్థ ప్రయోజనాల కోసమే పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఒక మంత్రి భూముల కబ్జాలకు పాల్పడుతుంటే, మరో మంత్రి వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారన్నారు. ఇక ఆర్థిక మంత్రి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. ప్రతిరోజు కేసీఆర్ అప్పులు చేశాడని మొరుగుతున్న నాయకులు ఎందుకు చేశారో బదులిచ్చారు. కేసీఆర్ చేసిన అప్పులకు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి సజీవ సాక్షాలుగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో లక్షల కోట్లు అప్పుచేసి ఏమి అభివృద్ధి చేసిందో రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారన్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి ఆలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భూ దందాలకు పాల్పడుతూ అనేక అక్రమాలకు ఊతమిస్తున్నారన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో దృశ్యాలను సభా వేదికపై ప్రదర్శించారు. మరికొద్ది రోజుల్లో ఎస్ఐఆర్ పక్రియ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ప్రతి బిఎలఎ అప్రమత్తంగా ఉండాలన్నారు. అర్హత గల వ్యక్తుల ఓటర్లు తొలగించకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో దిశా నిర్దేశర చేశారు. డిజిటల్ సభ్యత్వ నమోదులో యువత క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనకు వచ్చిన యువ నేత కేటీఆర్ కు అటు హెల్ప్ వద్ద ఇటు సభా ప్రాంగణం వద్ద కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు, తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు లింగాల కమల్ రాజ్, బీఆరఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, దిండిగాల రాజేందర్, మరికంటి ధనలక్ష్మి, పాలేరు నియోజకవర్గ నాలుగు మండలాల పార్టీ మాజీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషపోయిన వీరన్న, పున్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య పాల్గొన్నారు

# ఇంయాకు అమెరికా అండ..

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. తాను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం భారత్‌కు శ్వేతసౌధంలో ఒక గొప్ప మిత్రుడు ఉన్నట్టేనని, అక్కడి వారందరికీ మోదీ అంటే గౌరవం ఉం దని పేర్కొన్నారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పం దం అంశాన్ని మీడియా ప్రస్తావించగా.. ట్రంప్ స్పం దిస్తూ మోదీ కఠినమైన చర్చాకర్త (నెగోషియేటర్) అని చెప్పారు. మోదీని చూపిస్తూ.. ''ఈయనను చూ డండి. చాలా అందంగా కనిపిస్తారు. దేవదూతలా సున్నితంగా కనిపిస్తారు. కానీ ఆయన చాలా దృఢ మైన, కఠినమైన వ్యక్తి. గొప్ప వాణిజ్య చర్చాకర్త. ఆ యన భారత ప్రజలను ప్రేమిస్తారు. అలాగే అమెరి కానూ ప్రేమిస్తారు.



గతంలో మేం హూస్టన్‌లో 'హౌడీ మోడీ' కార్యక్రమం నిర్వహించాం. స్టేడియం మొ త్తం నిండిపోయింది. భవిష్యత్తులో మేం భారత్‌కు వెళ్లనున్నాం'' అని ట్రంప్ పేర్కొన్నారు. పశ్చిమా సియాలో భారత్ ఎలాంటి పాత్ర పోషించాలని భావిస్తున్నారని ట్రంప్‌ను మీడియా ప్రశ్నించగా.. ''భార త్ ప్రతీ అంశంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. మోదీ నాయకుడిగా ఉన్నంత కాలం భారత్ కీలక పాత్ర పోషిస్తూనే ఉంటుంది'' అని సమాధానమిచ్చా రు. ఇక హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై అమెరికా చేసిన దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతిచెందిన అంశాన్ని మీడియా ప్రస్తావించగా.. తాను ఆ ఘటన గురించి విన్నానని, దిగ్భ్రాంతి కలిగించిందని ట్రంప్ చెప్పారు. మరో వైపు ట్రంప్‌తో భేటీలో ప్రధాని మోదీ భారతీయ నావికుల భద్రత అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. ఇటీవల హోర్ముజ్‌లో నౌకలపై అమెరికా చేసిన దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మృతిచెందిన అంశాన్ని ప్రస్తావించారు. ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో లక్షలాది మంది భారతీయ నావికులు విధులు నిర్వహిస్తున్నారని.. ప్రపంచ వాణిజ్య పురోగతికి తోడ్పడుతున్నారని మోదీ స్పష్టం చేశారు. వారి భద్రత భారత్‌కు అత్యంత ప్రధానమైన అంశమని ట్రంప్‌కు వివరించారు.

# అభిమాని చెంతకు..

హనుమకొండ, జూన్ 17 (వార్త వేదిక సూర్య):

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మానవత్వం చాటుకున్నారు. అరుదైన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమైన తన అభిమాని పొనుగంటి నిరంజన్(17) కోసం బుధవారం హనుమకొండ వచ్చారు. పవన్ కల్యాణ్‌ను ఒక్కసారైనా ప్రత్యక్షంగా కలవాలనే నిరంజన్ ఆకాంక్షను వీడియోల ద్వారా తెలుసుకున్న జనసేనాని ఆ కోరికను నెరవేర్చారు. మంచంపై కదలలేని స్థితిలో ఉన్న నిరంజన్‌ను చూసి చలించిపోయారు. ఆ మంచంపైనే కూర్చొని నిరంజన్ చేతిని ఆప్యాయంగా ముద్దాడిన పవన్ కల్యాణ్.. 'ఎలా ఉన్నావు?' అంటూ ఆత్మీయంగా పలకరించారు. 'ఆరోగ్యం ఎలా ఉంది...? అధైర్యపడకు.. మరింత మంచి చికిత్స అందిస్తే తప్పకుండా కోలుకుంటావు...'లేచి తిరుగుతావు' అని ధైర్యం చెప్పి ఉత్సాహపరిచారు. తన వెంట తీసుకొచ్చిన తిరుమల వెంకటేశ్వరస్వామి వారి శేష వస్త్రాన్ని నిరంజన్‌కు కప్పిన పవన్ కల్యాణ్.. స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని కూడా అందజేశారు. అలాగే, నిరంజన్‌కు ప్రేమతో. పవన్‌కల్యాణ్ అని రాసిన గబ్బర్ సింగ్ సినిమా ఫోటో ఫ్రేమ్‌ను బహూకరించారు. 'ప్రియమైన నిరంజన్....ప్రేమతో.... ఆ దుర్గామాత ఆశీస్సులతో నువ్వు చల్లగా ఉండాలని కోరుకుంటూ..' అని పవన్ తన స్వదస్తూరితో సందేశం రాసి జనసేన డైరీని కూడా ఇచ్చారు. నిరంజన్ ఆరోగ్యం కోసం భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయిస్తానని తెలిపారు. అన్నట్టుగానే దేవాలయాన్ని సందర్శించి నిరంజన్ పేరు మీద ప్రత్యేక పూజలు చేయించారు. మాట్లాడలేని స్థితిలో ఉన్న నిరంజన్‌లో పవన్‌కల్యాణ్‌ను ప్రత్యక్షంగా చూడగానే ఎక్కడిలేని ఉత్సాహం కనిపించింది. ఏడేళ్ల వరకు బాగానే ఉన్న నిరంజన్ ఆరోగ్యం.. డ్యూచెన్ మస్కులర్ డిస్ట్రోఫీ (డీఎండీ) అనే జన్యు సంబంధమైన వ్యాధి వల్ల క్రమంగా క్షీణిస్తోందని బాలుడి తల్లి మానస విలపిస్తూ పవన్ కల్యాణ్‌కు పరిస్థితిని వివరించారు. కదలలేని స్థితి నుంచి చివరికి మంచానికే పరిమితమయ్యాడని చెప్పారు. దీంతోభావోద్వేగానికి గురైన పవన్ కంటతడి పెట్టుకున్నాడు. ఇక, పవన్ కల్యాణ్‌ను అనుసరిస్తూ నిరంజన్ చేసిన డ్యాన్స్‌ల వీడియోలను పవన్ కల్యాణ్ ఆసక్తిగా తిలకించారు. నిరంజన్ తనకో కుక్క పిల్ల కావాలని కోరగా కొనిస్తానని మాటిచ్చారు. ఇక, కుటుంబపోషణ కోసం క్యాంటీన్ పెట్టుకోవడానికి తమకు సాయం చేయాలని, సొంతింటిని ఏర్పాటు చేయాలని నిరంజన్ తల్లి మానస కోరగా పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారు. క్యాంటీన్ ఏర్పాటుకు కావాల్సిన సాయం చేయాలని తన పీఏను ఆదేశించిన పవన్ కల్యాణ్.. సొంతింటిని కూడా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. నిరంజన్ వైద్య ఖర్చుల కోసం రూ.లక్ష నగదు సాయం చేశారు.





# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్, జూన్ 17 (వార్త వేదిక సూర్య):

రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. లాభదాయక వ్యవసాయం వైపు తెలంగాణ అడుగులు వేయాలని సూచించారు. పేదలు సన్నబియ్యం తినాలని.. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సచివాలయంలో భట్టివిక్రమార్క అధ్యక్షతన బుధవారం కేబినెట్ సబ్ కమిటీ సమావేశం అయింది. ఈ భేటీకి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు, నిల్వ సదుపాయాలపై ఈ సవిక్షలో చర్చించామని తెలిపారు.నాణ్యమైన వరి రకాల సాగుకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ సోనామసూరికి సంబంధించి వివిధ రకాలపై ఫోకస్ పెట్టామని వివరించారు. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ ఉన్న పంటలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పుకొచ్చారు. బాయిల్డ్ రైస్ కొనుగోళ్లు నిలిపివేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విధానాలతో తెలంగాణ రైతాంగం నష్టపోతోందని భట్టి విక్రమార్క విమర్శించారు. గ్రామగ్రామాన రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని రైతు కమిషన్ తెలిపింది. మేలుజాతి వంగడాలతో రైతుల ఆదాయం పెరుగుతుందని వ్యవసాయ కమిషన్ సూచించింది. రాబోయే సీజన్లలో నాణ్యమైన వరి రకాల సాగు విస్తరణ లక్ష్యమని పేర్కొంది. ఎఫ్‌సీఐ కొనుగోళ్లు తగ్గించడంతో రైతులకు ఇబ్బందిగా మారిందని వ్యవసాయ కమిషన్ అభిప్రాయపడింది.రైతాంగాన్ని అదుకునేందుకు ప్రజాప్రభుత్వం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. జాతీయంగా, అంతర్జాతీయంగా డిమాండ్ ఉన్న మేలు రకాల సాగుకు రైతులను ప్రోత్సహించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. పేదలు కూడా సన్న బియ్యం తినాలి.. రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి అనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నిర్ణయాలను తీసుకుని ముందుకు వెళుతోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు కార్యకలాపాలు, నిల్వ సదుపాయాలు, వానకాలం సాగు పై కేబినెట్ సబ్ కమిటి చర్చించింది. బిపిటి 5204, తెలంగాణ సోనా జై శ్రీరామ్, హెచఎంటీ రకాల వంగడాలను రైతులు పెద్ద ఎత్తున సాగు చేసుకునేలా ప్రభుత్వం



ప్రత్యేక చర్యలు చేపట్టాలని రైతు కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఆయా పంటలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి డిమాండ్ ఉండడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. మేలుజాతి వంగడాలు సమృద్ధిగా ఉన్నాయని.. కాబట్టి వీటిని సాగు చేస్తే రైతులకు ఆదాయం గణనీయంగా ఉంటుదని వ్యవసాయ కమిషన్ తెలిపింది. ప్రభుత్వం ఈ వంగడాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, గ్రామ గ్రామాన రైతులను చైతన్యపరచడానికి ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కమిషన్ తెలిపింది. రాబోయే సీజన్లలో ఈ రకాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం ద్వారా అటు రైతులకు అదనపు ఆదాయం, ఇటు మార్కెట్ రంగానికి పూర్తి ప్రయోజనం చేకూరుతుందని, వరి సాగులో తెలంగాణ రాష్ట్రం మరింత లాభదాయకమైన దిశగా అడుగులు వేస్తుందని వ్యవసాయ కమిషన్ సైతం కేబినెట్ సబ్ కమిటీకి నివేదించింది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా.. కొనుగోళ్ళకు తగ్గిస్తూ మనల్ని ఇబ్బంది పెడుతోందని వ్యవసాయ కవిషన్ తెలిపింది. అంతేకాక బాయిల్డ్ రైస్ ను ఏమాత్రం కొనుగోలు చేయడం లేదని స్పష్టం చేసింది. రాష్ట్ర రైతాంగాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపింది. సమావేశంలో రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి, సీడ్ కార్పోరేషన్ చైర్మెన్ అన్వేష్ రెడ్డి, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జాతీయ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## కుమారుడని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన సామాజిక కార్యకర్త , ఆర్టిఐ జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్

చౌటుప్పల్, (వార్త వేదిక సూర్య)

చౌటుప్పల్ మండలం లోని నేలపట్ల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త , సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ తన కుమారుడు దబ్బటి అభిమన్యు ను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించారు ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్య ఉందని ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారం చేస్తున్నారని తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని పిల్లలను ప్రభుత్వ పాఠశాల లో చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు సుజాత , శ్రీవాణి , శ్వేత తదితరులు ఉన్నారు.

## ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలు అందజేత

తుర్కపల్లి, (వార్త వేదిక సూర్య)



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలను గ్రామ సర్పంచ్ బానోతు బులి వీరన్న అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందుకొని చక్కటి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమలత, కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు సాయి, కారోబార్ శ్రీశైలం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

జెడ్పిహెచ్ఎస్ తుర్కపల్లిలో...........

తుర్కపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను సర్పంచ్ సోమల వెంకటేశం, ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్ దూదిపాల జ్యోతి ,మూసుకుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వరరావు, బీరెల్లి హరిత, బండి మధుకర్ ,రాజమైన అంబాజీ, ఆదరాసు పల్లి వెంకటలక్ష్మి, భూక్య గోవిందు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాల,కళాశాలలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

### -ఆదర్శ పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ శివ స్వరూపా రాణి

చౌటుప్పల్, (వార్త వేదిక సూర్య)




యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో 2026 -27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ,ఏసీఈ గ్రూపులలో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బుధవారం ప్రిన్సిపాల్ శివ స్వరూప రాణి పత్రికకు ఇచ్చిన ఓ ప్రకటన ద్వారా తెలిపారు. అర్హులైన స్థానిక విద్యార్థులు ఈనెల 22 లోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఓటరు జాబితాల ప్రక్షాళనకే ఎస్ఐఆర్ ప్రక్రియ





## చేడం వెంకటరమణ గుప్తా

రాజేంద్రనగర్, జూన్ 17 ( వార్త వేదిక సూర్య ) :

షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఉమ్మడి కొత్తూరు మండలం, కొత్తూరు మున్సిపాలిటీ, నందిగామ మండలాలకు చెందిన బీఎల్ఏ-2లు, ముఖ్య నాయకుల సమావేశం బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందె బాబయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, జిల్లా ఐటీ ఇన్‌చార్జి చేడం వెంకటరమణ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చేడం వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ, ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ప్రక్రియపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. ఎస్ఐఆర్ అనేది భారత ఎన్నికల వ్యవస్థలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగమని, ఇది కొత్తగా ప్రవేశపెట్టిన విధానం కాదని తెలిపారు. ఎన్నికల సంఘం గతంలో కూడా అనేకసార్లు ఈ ప్రక్రియను నిర్వహించిందని పేర్కొన్నారు..అర్హులైన భారతీయ పౌరులు ఓటరు జాబితాలో నమోదు కావడం, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మారిన వారి వివరాల సవరణ, ఒక వ్యక్తి పేరు ఒకే చోట నమోదు అయ్యేలా చూడడం వంటి లక్ష్యాలతో ఎస్ఐఆర్ నిర్వహిస్తారని వివరించారు. ఎన్నికల సంఘం అధికారులు, బీఎల్ఏలు ఇంటింటికీ వచ్చినప్పుడు ఓటర్లు అవసరమైన ఫారాలను పూరించి అందించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడైన భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడడంతో పాటు అనర్హులు ఓటరు జాబితాల్లో చేరకుండా నిరోధించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపడుతోందన్నారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఓటమి భయంతోనే ఎస్ఐఆర్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఎన్నికల ఫలితాలకు ఎస్ఐఆర్ ప్రక్రియకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అశోక్ గౌడ్, నరసింహ గౌడ్, ఎస్ఐఆర్ కో-కన్వీనర్ వెంకటేష్ యాదవ్, మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, రణధీర్ గౌడ్, అరవింద్ చారి, రమేష్, నాగరాజు, మాణిక్యం, సుధాకర్ అప్పా, మోహన్ సింగ్ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే ఉమ్మడి కొత్తూరు, నందిగామ మండలాలకు చెందిన పార్టీ నాయకులు, బీఎల్ఏలు, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రాజేంద్రనగర్ అభివృద్ధే ధ్యేయం- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, జూన్ 17 ( వార్త వేదిక సూర్య ):

రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధే తన ధ్యేయమని, ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు సకల సౌకర్యాలు, సమృద్ధి గల మౌలిక వసతులు, ఉత్తమ ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రమైన పరిసరాలు కల్పించేందుకు తన కృషి నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని రాజేంద్రనగర్ మరియు భగవత్‌గూడ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అభివృద్ధిని అడ్డుకునే శక్తి ఎవరికీ లేదని, ప్రజలతో తన అనుబంధాన్ని దూరం చేసే ప్రయత్నాలు విజయవంతం కావని అన్నారు.

ప్రతి ఇంటి సంక్షేమం, ప్రతి కుటుంబ భవిష్యత్తు కోసం తన పోరాటం నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధి ఆగదని, ప్రజా సేవ తగ్గదని, రాజేంద్రనగర్ ప్రగతి పథంలో ముందుకు సాగుతూనే ఉంటుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.



## వివేకానంద నగర్‌లో వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఐదవ బ్రాంచ్ ప్రారంభం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

కూకట్ పల్లి, జూన్ 17 (వార్త వేదిక సూర్య) :

శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ 5వ బ్రాంచ్‌ను శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) ఛైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. వివేకానంద నగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో, రామకృష్ణ వీధి రోడ్డు చివరన ఏర్పాటు చేసిన ఈ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. స్థానిక ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, సొసైటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ, వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సమాజంలోని చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి పొందాలనుకునే యువత, మహిళా సంఘాలకు రుణ సౌకర్యాలు అందించి ఆర్థికంగా బలోపేతం చేయడంలో కో-ఆపరేటివ్ సొసైటీల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చిన్న వ్యాపారస్తులు రుణాలు పొందడం ద్వారా తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని, ఆర్థిక క్రమశిక్షణతో రుణాలను తిరిగి చెల్లించడం ద్వారా మరింత మందికి సాయం చేసే అవకాశం కలుగుతుందని సూచించారు. ముఖ్యంగా మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, చిన్న వ్యాపారవేత్తలకు ఈ సొసైటీ ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కమిటీ సభ్యులు జి. నర్సింగ్ రావు, లక్ష్మీనారాయణ, జి. ప్రసాద్ నాని తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్ రామారావు, మయ్య, కె. నాగరాజు, బి. తిరుపతిరావు, డి. వెంకటేశం, కె. వెంకట పద్మావతి, యు. రమాదేవి, మహిళా గ్రూప్ లీడర్ మంజుల తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి, కమిటీ సభ్యులకు, వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులకు, ఉద్యోగులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆర్థికాభివృద్ధికి మరో అడుగు వివేకానంద నగర్‌లో ప్రారంభమైన వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ 5వ బ్రాంచ్ స్థానిక ప్రజలకు, ముఖ్యంగా మహిళా సంఘాలు, చిన్న వ్యాపారవేత్తలకు ఆర్థిక సహకారం అందిస్తూ స్వయం ఉపాధి, వ్యాపారాభివృద్ధికి కొత్త అవకాశాలను కల్పించనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజా సంక్షేమం కోసం నిరంతర కృషి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్, జూన్ 17 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు, సమృద్ధి గల మౌలిక వసతులు, ఉత్తమ ఆరోగ్య సేవలు, పరిశుభ్రమైన పరిసరాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని రాజేంద్రనగర్ మరియు భగవత్‌గూడ ప్రాంతాల్లో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అభివృద్ధిని అడ్డుకునే శక్తి ఎవరికీ లేదని, ప్రజలతో తన అనుబంధాన్ని దూరం చేసే ప్రయత్నాలు విజయవంతం కావని స్పష్టం చేశారు. ప్రతి ఇంటి సంక్షేమం, ప్రతి కుటుంబ భవిష్యత్తు కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని పేర్కొంటూ, అభివృద్ధి ఆగదని, ప్రజా సేవ తగ్గదని, రాజేంద్రనగర్ ప్రగతి పథంలో ముందుకు సాగుతూనే ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు పలుగుచెరువు మహేష్, రగడంపల్లి శ్రవణ్ కుమార్, వర్రి లలిత్, అనుముల జాన్ పాల్, నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు మంగళారం శ్రీనివాస్, పెండ్యాల శ్రీధర్, నయీమ్ భాయ్, భారత్ రెడ్డి, సిరాజ్, మహిళా నాయకులు యాదమ్మ యాదవ్, జాన్సీ రాణి, మాధవి, బుద్వేల్ టీచర్స్ కాలనీ అధ్యక్షుడు నందిగామ నర్సింహా, రాజేంద్రనగర్ ఏరియా అధ్యక్షుడు శ్రీకాంత్, భగవత్‌గూడ అధ్యక్షుడు రాజగోపాల్ రెడ్డి, నాయకులు పర్వతాలు, యువ నాయకులు గోల్కొండ సంతోష్, గుంటి రమేష్, అరింట్ల విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ కళాశాలను సందర్శించిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, జూన్ 17(వార్త వేదిక సూర్య)

మేడిబావిలోని పాత సెట్విన్ భవనంలో తాత్కాలికంగా కొనసాగుతున్న ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలను మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌తో సమావేశమై విద్యార్థులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాల ప్రస్తుతం తాత్కాలిక భవనంలో కొనసాగుతున్నందున తగిన మౌలిక సదుపాయాల లేమితో విద్యార్థులు, సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రిన్సిపాల్ ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన డా. సామల హేమ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీ పద్మారావు గౌడ్ కృషితో కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ.30 కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ నిధులు నిలిపివేయబడినట్లు పేర్కొన్నారు. నిధుల విడుదల కోసం ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి విషయం తీసుకెళ్లడంతో పాటు పలు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు స్పందన రాలేదని అన్నారు. అలాగే ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ పలుమార్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్‌ను కలిసి విన్నవించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తాను స్వయంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి కళాశాల సమస్యలను వివరించినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం కళాశాలను తాత్కాలికంగా ఉస్మానియా యూనివర్సిటీలోని అనుకూలమైన భవనానికి మార్చే విషయమై యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు డా. సామల హేమ తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఇప్పటికే ఇబ్బందిగా మారిందని కలశాల పరిసరాలను చూసి కళాశాలలకు అడ్మిషన్లు తగ్గిపోతున్నాయి అని తెలిపారు పాత భవనానికి కొత్త రంగులు అద్ది ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉన్న కళాశాలలకు,పాఠశాలలకు కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, గత రెండు రోజులుగా కళాశాల బోర్‌వాటర్‌లో డ్రైనేజీ నీరు కలుస్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించి విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా తక్షణ చర్యలు చేపట్టాలని డా. సామల హేమ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై. ఇంద్రాదేవి, అధ్యాపకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం
జూన్ 18, 2026
సంపుటి : 2 సంచిక : 29
Follow:

# బాబుల్ రెడ్డి నగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 'బడిబాట'





### రెండు రోజుల్లోనే 70 నూతన ప్రవేశాలు

- ఘనంగా చిన్నారుల అక్షరాభ్యాసం
- విద్యా ఉత్సవంగా మారిన ప్రవేశాల పండుగ
- ప్రభుత్వ బడిలో కార్పొరేట్ స్థాయి వసతులు: హెచ్ఎం అనిత
- హాజరైన స్థానిక నాయకులు సంతోష్ గౌడ్, రమేష్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూన్ 17 ( వార్త వేదిక సూర్య ) :**
అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 'బడిబాట' (ప్రవేశాల ఉత్సవం) కార్యక్రమం బుధవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతనంగా చేరిన చిన్నారులకు సాంప్రదాయబద్ధంగా సరస్వతి పూజ నిర్వహించి, అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా చిన్నారుల చేత ఓనమాలు దిద్దిస్తూ విద్యా వాతావరణంలోకి ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ విద్యా ఉత్సవానికి ముఖ్య అతిథులుగా స్థానిక నాయకులు సంతోష్ గౌడ్, రమేష్ రెడ్డి హాజరై ప్రసంగించారు. నేటి చిన్నారులే రేపటి భారత నిర్మాణ శిల్పులని, ప్రతి బిడ్డకు విద్యే జీవితాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన సాధనమని వారు పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, వసతులు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని వారు పిలుపు నిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాలలో నూతనంగా ఎల్‌కేజీ , యూకేజీ తరగతులను ప్రారంభించామని వెల్లడించారు. ప్రవేశాలు ప్రారంభించిన కేవలం రెండు రోజుల వ్యవధిలోనే 70 మంది విద్యార్థులు పాఠశాలలో చేరడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. గత విద్యా సంవత్సరంలో ఈ పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ప్రతిష్టాత్మక గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించడం ఇక్కడి విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, రెండు జతల యూనిఫాంలు అందిస్తోందని హెచ్ఎం తెలిపారు. వీటితో పాటు ఉచిత విద్యుత్ సౌకర్యం, కంప్యూటర్ ల్యాబ్స్, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. అక్షరమే విజయానికి తొలి మెట్టు. నేడు నేర్చుకునే ప్రతి అక్షరం రేపటి ఉజ్వల భవిష్యత్తుకు పునాది అవుతుంది. తల్లిదండ్రులు పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలి అని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు వినోద్ కుమార్, పార్వతి, భారతి, విజేశ్వరి, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు మరియు స్థానిక కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.






## ఈనెల 23న జరగనున్న బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాట్లను పరిశీలించిన కృష్ణారావు

**కూకట్ పల్లి, జూన్ 17 (వార్త వేదిక సూర్య) :**
ఈనెల 23వ తేదీన జరుగు శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్న నేపద్యంలో సమావేశం జరగనున్న నరేన్ గార్డెన్స్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు శంభీ పూర్ రాజు, రాగిడి లక్ష్మారెడ్డి గారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు, మజ్జిగ, భోజనాలు ఏర్పాట్లు సమావేశ ప్రాంగణం, అన్ని సక్రమంగా ఉండేటట్లు ఆర్గనైజేషన్ కమిటీకి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు కొమిరిశెట్టి సాయి బాబు, నవతా రెడ్డి, శేర్లింగంపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



## ఓటర్లు తమ పేర్లు తప్పనిసరిగా నమోదుచేసుకోవాలి - మురారి స్మితా కోటేష్ గౌడ్

**సికింద్రాబాద్, జూన్ 17(వార్త వేదిక సూర్య)**
మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు ప్రత్యేక సర్వ సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేష్ గౌడ్ తార్నాక డివిజన్ శాంతి కుమార్ తో పర్యటించి ఇంటి ఇంటికి తిరుగుతూ ఓటర్ జాబితాను పరిశీలిస్తూ ఓట్లు లైన్ అర్హులైన వారందరికి ఎన్యూమరేషాన్ ఫారాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారందరు తమ పేర్లు ఓటర్ జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు.

## ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

**సికింద్రాబాద్ , జూన్ 17(వార్త వేదిక సూర్య)**



ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్వర్యంలో బుధవారం బన్సిలాల్‌పేట్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లోఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అమీర్పేట్ సర్కిల్ 39 డిసి ఈఆర్ఓ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఓట్లు తొలగకుండా నూతన ఓట్లకు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ తదితరులున్నారు.

# ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర భగ్నం




### నల్లగొండలో ఎన్టీఆర్ విగ్రహం దహనం కేసును ఛేదించిన జిల్లా పోలీసులు

### ఇద్దరు నిందితుల అరెస్టు -- కారు, సెల్‌ఫోన్లు స్వాధీనం

### సీసీటీవీ ఆధారాలతో నిందితులను గుర్తించిన నల్లగొండ పోలీసులు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్

**నల్గొండ టౌన్ జూన్ 17 వార్త వేదిక సూర్య**
నల్లగొండ పట్టణంలో జూన్ 6వ తేదీ తెల్లవారుజామున చోటుచేసుకున్న ఎన్టీఆర్ విగ్రహం దహనం ఘటనను నల్లగొండ టూ టౌన్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి సామాజిక ఉద్రిక్తతలను సృష్టించాలనే ఉద్దేశంతో ఈ ఘటనకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ వెల్లడించారు.

నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఎన్.జి. కళాశాల సమీపంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి తగులబెట్టిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై మున్సిపల్ 48వ వార్డు అధికారి బుజనూరి స్వప్న ఫిర్యాదు మేరకు నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నం.232/2026 కింద దీమీ సెక్షన్లు 326(ఫ్), 196, 126(2), 324(4), 292 మరియు ౯౫ూ౯ా ౼ూ౯్-1984 సెక్షన్-4 ప్రకారం నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డీఎస్పీ కె శివరాం రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. నల్లగొండ సీసీఎస్, టూ టౌన్ పోలీసుల సంయుక్త బృందాలు సంఘటన స్థలం పరిసర ప్రాంతాల్లోని వందలాది గంటల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించాయి. అనుమానాస్పద వాహనాల కదలికలు, సాంకేతిక ఆధారాలు, ప్రయాణ వివరాలను విశ్లేషిస్తూ నిందితుల జాడను కనుగొన్నారు

ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలను లక్ష్యంగా చేసుకుని వాటిని ధ్వంసం చేయాలని ప్రణాళిక రూపొందించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కుట్రలో భాగంగా మొదట నల్లగొండలోని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎంపిక చేసుకుని, సంఘటనకు ముందు అక్కడి పరిస్థితులను పరిశీలించి, దాడికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేసినట్లు దర్యాప్తులో బయటపడింది

జూన్ 6వ తేదీ తెల్లవారుజామున సుమారు 3:45 గంటల సమయంలో నిందితులు పాలకురి అశోక్ కుమార్ గౌడ్‌కు చెందిన బలెనో కారు నంబర్ ౡా-07-ఌ-2430లో నల్లగొండకు చేరుకున్నారు.

ముందస్తుగా తెచ్చుకున్న రెండు పాత బెడ్‌షీట్లను ఎన్టీఆర్ విగ్రహంపై కప్పి, ఒక లీటర్ పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటన ద్వారా ప్రజల్లో ఆగ్రహం, ఆందోళన రేకెత్తించి ప్రజల మధ్య ఉద్రిక్త పరిస్థితులు సృష్టించాలనే కుట్ర పన్నినట్లు పోలీసులు గుర్తించారు

ఈ కేసులో నిందితులైన పాలకురి అశోక్ కుమార్ గౌడ్ (45), ప్రైవేట్ లెక్చరర్, చైతన్యపురి, హైదరాబాద్ మరియు ఎలుకంటి ప్రణీత్ (23), ప్రైవేట్ ఉద్యోగి, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లాలను అరెస్టు చేశారు

వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన బలెనో కారు మరియు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డిజిటల్ ఆధారాలను సైతం పోలీసులు విశ్లేషిస్తున్నారు.

ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. సామాజిక శాంతి, సామరస్యాలను దెబ్బతీసే కుట్రలను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్టు చేసిన డీఎస్పీ కె. శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ ఎస్. రాఘవరావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు డి. చంద్రశేఖర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, రూరల్ ఎస్ఐ డి. సైదాబాబు, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, సీసీఎస్ సిబ్బంది పుష్పగిరి, శివరాజు, సాయి, నరేశ్, నాగార్జున, కమల్, టూ టౌన్ సిబ్బంది బాలకోటి, షకీల్, శంకర్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల పూజా కార్యక్రమంలో పాల్గొన్న కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

**కూకట్ పల్లి, జూన్ 17 (వార్త వేదిక సూర్య) :**



మియాపూర్‌లో నిర్వహించిన సమ్మక్క--సారలమ్మ అమ్మవార్ల పూజా మహోత్సవ కార్యక్రమానికి రాచమల్ల కృష్ణ పటేల్ వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొని అమ్మవార్ల దివ్య ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, రామచంద్ర, బాలింగ్ యాదగిరి గౌడ్, వీరేందర్ గౌడ్, కరుణాకర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, భాస్కర్ గౌడ్, తిరుపతి, తాండ్ర రాంచందర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, రవికుమార్ గౌడ్, వాసు, దినేష్ గౌడ్, గిరి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ జన్మదిన వేడుకలు

**కుత్బుల్లాపూర్, జూన్ 17 (వార్త వేదిక సూర్య):**



కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ జన్మదినం సందర్భంగా బుధవారం వారి ఇష్టదైవం ప్రఖ్యాత గాంచిన శ్రీ శ్రీ శ్రీ చిత్తారమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిత్తారమ్మ ఆలయం నుండి షాపూర్ నగర్ లోని నివాసానికి కార్యకర్తలు అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడానికి వస్తున్న అభిమానులను వారి వెంట శాలువాలు పువ్వుల బొకేలు ఇలాంటివి తీసుకురావద్దని శ్రీశైల గౌడ్ గారు చెప్పడంతో వారు పిల్లలకు ఉపయోగపడే నోటుబుక్ పెన్నులు పెన్సిళ్లను తీసుకొని రావడం జరిగింది. అభిమానులు తీసుకొని వచ్చిన నోట్ బుక్స్ ను విద్యార్థులకు పంపిణీ చేసి తమ సేవా భావాన్ని తెలియజేస్తూ ఈ సేవా కార్యక్రమంలో పాలు పంచుకున్నందుకు కూన శ్రీశైలం గౌడ్, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో విచ్చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.






## చేపూరి అరుణ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించిన జాలే నరసింహారెడ్డి

దేవరకొండ జూన్ 17 (వార్త వేదిక సూర్య):-

నేడు చందంపేట మండలంలోని పెద్దమూల గ్రామానికి చెందిన చేపూరి అరుణ్ కుమార్ కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన విషయం తెలుసుకొని వారు అందుబాటులో లేని కారణంగా టెలిఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించి పెద్దమూల గ్రామానికి చెందిన ఆనంద్ ద్వారా దహన సంస్కారాల నిమిత్తం 10,000రూ,, అక్షరాల పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన పీసీసి సభ్యులుడ పి ఏ సి ఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి

## ఆంగోత్ దేవుడు మృతి చాలా బాధాకరం

**బీ .ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్**

దేవరకొండ జూన్ 17 (వార్తా వేదిక సూర్య):-



దేవరకొండ మండలం లోని కర్నాటి పల్లి గ్రామం కేశ్య తండా కి చెందిన బీ .ఆర్.ఎస్ పార్టీ కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి ఆంగోత్ సంతోష్ నాయక్ తాత ఆంగోత్ దేవుడు నాయక్ మృతి చాలా బాధాకరం అని బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ అన్నారు బుధవారం దేవుడు నాయక్ గారి మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అంగోతు దేవుడు హఠాన్మరణం అత్యంత బాధాకరం

దేవరకొండ జూన్ 17 (వార్త వేదిక సూర్య):-



ఈ రోజు అంగోతు దేవుడు గారి నివాసానికి చేరుకున్న కిషన్ నాయక్ ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దేవుడు గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ గారితో పాటు స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు గ్రామస్తులు పాల్గొని మృతునికి నివాళులు అర్పించారు

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "మార్నింగ్ వాక్ విత్ పీపుల్" కార్యక్రమం

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ జూన్ 17 (వార్త వేదిక సూర్య):-

నేరేడుగొమ్ము మండలం, జోడుబావి తండా గ్రామంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ నిర్వహించిన "మార్నింగ్ వాక్ విత్ పీపుల్" కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేషంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని వీధుల్లో ఆ గ్రామ సర్పంచ్ బానావత్ మంజునాథ్ గారితో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు
ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా పాలన మరింత పారదర్శకంగా మరియు ప్రజలకు చేరువగా ఉంటుందని పేర్కొన్నారు
అనంతరం జోడుబావి తండా గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో



నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య సంఘ భవనాన్ని ఎమ్మెల్యే బాలు నాయక్ గారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ఈ భవనం ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు
స్వయం సహాయక సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాల కల్పన, పొదుపు కార్యక్రమాల నిర్వహణతో పాటు మహిళల అభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలు ఈ భవనంలో నిర్వహించబడతాయని తెలిపారు
మహిళలు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఈ సంఘ భవనం ఉపయోగపడుతుందని అన్నారు
తదనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు
అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు
ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని అన్నారు
గతంలో మీ సొంత ఇంటి నిర్మాణం మధ్యలో ఆగిపోయిన అలాంటి ఇండ్లకు కూడా పై కప్పు (స్లాబ్) వేసుకోవడానికి ప్రభుత్వమే 2 లక్షల రూపాయలు మీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది
దేవరకొండ నియోజకవర్గం మొత్తం 226 గుడిసెలో ఉన్నాయి.. వారందరికీ కూడా ఇందిరమ్మ ఇంట్లో ఇస్తున్నామని అన్నారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేద కుటుంబాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చూడడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు
ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ సీతా రామాంజనేయ, చంద్రమౌళీశ్వర దేవాలయ 21వ వార్షికోత్సవం






దేవరకొండ జూన్ 17 (వార్త వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి పట్టణంలోని చౌరస్తాలో గల ప్రముఖ దేవాలయం శ్రీ సీతారామాంజనేయ, చంద్రమౌళీశ్వర దేవాలయం 21వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అయిదున్నర గంటలకు సుప్రభాత సేవా కార్యక్రమంతో మొదలుపెట్టారు. దేవతామూర్తులకు అభిషేకం చేసి పూలమాలలతో దివ్యాంగ సుందరంగా అలంకరణ చేశారు. అనంతరం ప్రముఖ పురోహితులు పాల గణపతి శర్మ,పాల సదాశివశర్మ, ధేరం జయప్రకాష్ శర్మలు గణపతి,రుద్ర, రామతారక, నవగ్రహ, సర్వదేవత హోమాలు నిర్వహించారు. ఈ పవిత్ర హోమ కార్యక్రమంలో బొడిగ సాంబశివ గౌడ్ లలిత, బొడిగ శంకర్ గౌడ్ లక్ష్మీ శ్రీ,చెట్లపల్లి శ్రీనివాస్ ఇందిర, రావుల సత్యనారాయణ కొండలమ్మ, ఏరుకొండ రాము లలిత దంపతులు కూర్చున్నారు. హోమంలో కూర్చున్న అయిదుగురు దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నీల లక్ష్మయ్య,కోశాధికారి మైల బుచ్చిరెడ్డి, నాయిని రమేష్ రెడ్డి, నాయని సుభాష్ రెడ్డి, బచ్చు వెంకటేశ్వర్లు, రాచమల్ల నరసింహ, బూడిద వెంకటయ్య, నూతనగంటి ఈశ్వర్, వింజమూరు సత్యనారాయణ, కుంభం ముత్యపు రెడ్డి, నీల విజయ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ జూన్ 17 (వార్త వేదిక సూర్య ):-

చింతపల్లి మండలం, పోలేపల్లి రాంనగర్ గ్రామ సర్పంచ్ దొంతగోని యాదమ్మ రెండవ కుమారుడు దొంతగోని దశరథ్ - జ్యోతి దంపతుల పిల్లలకు నిర్వహించిన నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే , వారు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పిల్లలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే , ప్రజల ఆనందాల్లో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగ భూషణం, మాజీ జడ్పీటీసీ హరి నాయక్, పోలేపల్లి సర్పంచ్ దొంత గోని యాదమ్మ, వింజమూరు సర్పంచ్ యాది గౌడ్, మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్,వెంకటయ్య గౌడ్, నర్సింహారెడ్డి, మాస భాస్కర్, మునుకుంట్ల శేఖర్ గౌడ్, దుబ్బాకుల మదార్ గౌడ్, పిట్టల దుర్గయ్య, కొప్పుల జంగయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మునుకుంట్ల శేఖర్ గౌడ్, సిద్దగోని కృష్ణ గౌడ్, సిద్దగోని నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ జూన్ 17 (వార్తా వేదిక సూర్య):-

చింతపల్లి మండలం, తీదేడు (వెంకటంపేట) గ్రామానికి చెందిన సందే వెంకటమ్మ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించుకున్న నూతన గృహంలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించేందుకు కృషి చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతంగా అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు
అనంతరం నూతన గృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే , సందే వెంకటమ్మ గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, హౌసింగ్ ఏఈ చందు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శేఖర్, తీదేడు మాజీ సర్పంచ్‌లు కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, కొర్ర రాంసింగ్, సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ ఇడమోని వెంకటయ్య, ధరణిపతి రమణారావు, సందే లక్ష్మయ్య, శివర్ల శంకర్ యాదవ్, మురళి, సందే వెంకటయ్య, నర్సింహ, అంజయ్య, మీనారావు, కొరివి యాదగిరి, కొండల్, గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## తీదేడు గ్రామానికి నూతన 20 కె ఎల్ వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కి వినతి

దేవరకొండ జూన్ 17 ( వార్తా వేదిక సూర్య):-

చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు గ్రామ ప్రజల అవసరాలకు సరిపడా అందడం లేదని, గ్రామంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా అదనంగా 20 కె ఎల్ సామర్థ్యం గల నూతన వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేయాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ గారికి తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి మాట్లాడుతు ప్రస్తుతం గ్రామ ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, వేసవి కాలంలో నీటి అవసరాలు మరింత పెరుగుతున్నాయని తెలిపారు.గ్రామ ప్రజలకు నిరంతరాయంగా మరియు సరిపడా తాగునీరు అందించేందుకు అదనంగా 20 కె ఎల్ వాటర్ ట్యాంక్ అత్యవసరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్ రెడ్డి,ధరణిపతి రమణారావు,వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య,దాసరి కళమ్మ ముత్తయ్య,రెడ్డి పద్మ పరమేష్, శివర్ల పర్వతాలు యాదవ్,బిఆర్ఎస్ నాయకులు మద్రు రామారావు, సిమర్ల శ్రీను యాదవ్,మెరిక శంకరయ్య,సందె దేవయ్య,తదితరులు పాల్గొన్నారు

## నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్,కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ జూన్ 17 (వార్తా వేదిక సూర్య):-



చింతపల్లి మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామానికి చెందిన తోడేటి శ్రీ లక్ష్మీ ,రవి గారి చిన్నారులు శ్రీ విద్య , జశ్వంత్ సాయి ల నూతన పట్టు వస్రాలంకలణ కార్యక్రమం చింతపల్లి సాయి సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరుగగా అట్టి కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్, కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జగదీష్,సాగర్ రావు,సుమతమ్మ,ఎల్లంకి అశోక్ ,ఉప్పల యాదయ్య, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కరెంట్ షాక్‌తో మృతి చెందిన యువకుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 17 (వార్తా వేదిక సూర్య):-



చందంపేట మండలం, పెద్దమూల గ్రామానికి చెందిన చేపూరి అరుణ్ కుమార్ (తండ్రి: ముఖంధ్) కరెంట్ షాక్‌కు గురై దురదృష్టవశాత్తు మృతి చెందారు.ఈ విషాదకర ఘటన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతుడి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎమ్మెల్యే గారు, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులర్పించారు. అలాగే బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్వస్థితి కొండలు, కోరుట్ల మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల వెంకటయ్య, లింగాల నగేష్ గౌడ్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం
జూన్ 18, 2026
సంపుటి : 2 సంచిక : 29
Follow:



## దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 17 (వార్త వేదిక సూర్య):-

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులు, అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న భోజన వసతులను పరిశీలించి, భోజనం నాణ్యత ఎలా ఉందని రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు, సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, ఆసుపత్రిలో పరిశుభ్రత, సేవల నాణ్యతను ఎప్పటికప్పుడు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 17 (వార్త వేదిక సూర్య):-

ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యల్మలమంద మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్ నాయక్ మరియు తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన ఎల్ఐసీ ఏజెంట్ నీరంజన్ నాయక్ దేవరకొండ పట్టణంలోని సంజీవని హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు

ఈ సందర్భంగా గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అవసరమైన అన్ని వైద్య సేవలు అందేలా చూడాలని, మెరుగైన చికిత్స అందించి త్వరగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులకు సూచించారు.

అనంతరం గాయపడిన వారికి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆందోళన చెందవద్దని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమంలో కోరుట్ల మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏండ్ల జైలు

రాజన్న సిరిసిల్ల గాంధీచౌక్, జూన్ 17: (వార్తా వేదిక సూర్య )




బాలికపై లైంగిక దాడి, హత్య చేసిన కేసులో నిందితుడికి 20 ఏండ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ. 7వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో ప్రత్యేక కోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన బీ నవీన్‌కుమార్ (27)కు చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన బాలికతో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో 2019 మార్చి 13న బాలికను అపహరించాడు. దీంతో బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోక్సో కేసు నమోదైంది.

అనంతరం 2020 డిసెంబర్ 4న నిందితుడు బాలికను ఆమె ఇంటి నుంచి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయాన్ని బయటపెడుతుందని విషం తాగించాడు. బాలిక తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లాడు. అయితే చికిత్స పొందుతూ బాలిక మృతిచెందింది. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన వేములవాడ టౌన్ పోలీసులు.. సాక్షుల వాంగ్మూలాలు, శాస్త్రీయ ఆధారాలను కోర్టులో ప్రవేశపెట్టారు.

దీంతో నిందితుడిపై నేరాలు రుజువైనట్టు నిర్ధారించిన న్యాయస్థానం, ఈ మేరకు నిందితుడికి 20 ఏండ్ల కఠిన కారాగార శిక్షతోపాటు రూ. 7వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ కేసుల్లో నిందితుడికి శిక్షపడేలా పకడ్బందీగా దర్యాప్తు చేపట్టిన అప్పటి డీఎస్పీ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, కోర్టు కానిస్టేబుళ్లు మహేందర్, లతీఫ్, నవీన్, వెన్నెలను ఎస్పీ మహేశ్ బిగితే అభినందించారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి




## రాష్ట్రంలో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నల్లగొండ బ్యూరో, జూన్ 17 (వార్తా వేదిక సూర్య )

కార్మికుల పోరాడి సాధించుకున్న చట్టాలు రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం లైబ్రరీ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. నిత్యవసర వస్తువులు గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతూ సామాన్యులపై భారం మోపుతున్నారని ఆరోపించారు ఆశ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి రాంజీ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్కరణల చట్టాన్ని రద్దు చేయాలని రైతాంగానికి కనీసం మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు కార్మిక వర్గం సాధించుకున్న హక్కుల్ని అరిస్తున్న బిజెపి విధానాలపై కార్మిక వర్గాన్ని ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు.

సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లను రాష్ట్రంలో అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. దామరచర్ల యాదాద్రి పవర్ ప్లాంట్ లో ప్రైవేటీకరణ చేయాలని కుట్ర చేస్తూ తెచ్చిన టెండర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అంగన్వాడి ఆశాలకు 18 ఇస్తామని ప్రకటించిన హామీని అమలు చేయాలని వివో ఏళ్లకు 10000 రూపాయలు హమాలీలకు ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు బి. ప్రమీల, సిఐటియు ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్, దండంపల్లి సత్తయ్య, లకపాక రాజు, అవుతా సైదులు, మల్లు గౌతమ్ రెడ్డి, సహాయ కార్యదర్శిలు పెంజెర్ల సైదులు, అవుట రవీందర్, నల్ల వెంకటయ్య ,వలపుదాస్ భూలక్ష్మి, జిల్లా నాయకులు ఏదుల్లా సునీత, బొందు పార్వతి ,పొడిశెట్టి నాగమణి, తవిటి వెంకటమ్మ, మహేశ్వరి, జిట్టా నగేష్, పోలె సత్యనారాయణ, వంటపాక వెంకటేశ్వర్లు, వరికుప్పల ముత్యాలు, దయానంద్ అద్దంకి నరసింహ, జంజరాల శ్రీనివాస్, భీమ గాని గణేష్, నెలగొందరాసి లింగయ్య, జయచంద్ర,అనురాధ, రాజేష్, సుంకరబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 20 న మహబూబ్ నగర్‌లో బహిరంగ సభ



## కరపత్రం ఆవిష్కరణ

నల్లగొండ బ్యూరో, జూన్ 17 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు 2026 జూన్ 20, 21, 22 తేదీలలో మహబూబ్ నగర్ పట్టణంలో జరుగుతున్న సందర్భంగా 20 న జరుగు బహిరంగ సభ ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ తెలిపారు. నల్లగొండ మండలం జి. చెన్నారం లో మహా సభల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రెండు రెక్కలే ఆస్తిగా, చెమట చుక్కలే పెట్టుబడిగా గొడ్డు చాకిరీ చేసి మొత్తం సమాజానికి తిండి అందిస్తున్న శ్రామికవర్గం వ్యవసాయ కార్మికులు. రోజు రోజుకూ భారతదేశంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వలన ఉన్నవారు, లేనివారు అనే అంతరాలు పెరుగుతున్నాయి. ఆకలి, దరిద్రం, నిరుద్యోగం పెరుగుతున్నది. వ్యవసాయ కార్మికులకు అండగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో తెచ్చిన విబి-జి రామ్ జి చట్టం వ్యవసాయ కార్మికులకు గొడ్డలిపెట్టు. కార్మికుల హక్కులు దెబ్బతీసే 4 లెబర్ కోడ్స్ అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల, విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లులు తెచ్చారు. వ్యవసాయ కార్మికులకు తిండి, బట్ట, ఇల్లు, సాగు భూమి, కనీస వేతనం, ఉపాధి, విద్య, వైద్యం, అందడం లేదు. పోడు రైతులను, భూ నిర్వాసితులను, కౌలు రైతులను విస్మరిస్తున్నారు. రాష్ట్రంలో 72 లక్షల భూ కమతాలు ఉన్నాయి. పోడు రైతులకు, అసైన్డ్ రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి. కౌలు రైతులను ఆదుకోవాలి. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇస్తామన్న రూ. 12 వేల నగదు ఇవ్వాలి. ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చి. ఇండ్ల నిర్మాణానికి పూనుకోవాలి. ఇలాంటి అన్ని అంశాలపై సంఘం స్పందించి ఉద్యమాలు నడుపుతున్నది. ఈ నేపథ్యంలో జూన్ 20న భారీ బహిరంగ సభమహబూబ్ నగర్ పట్టణంలో జరుగుతుంది. మ.12 గం.ల కు మున్సిపల్ టౌన్ హాల్ నుండి ప్రదర్శన ప్రారంభమై, మ. 2 గం.లకు బాలుర జూనియర్ కళాశాల గ్రౌండ్ ప్రాంగణంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షులు కట్ట అంజయ్య, వ్యవసాయ కార్మికులు బూరుగు బిక్షం, జిల్లపెల్లి నరసింహ, సేపూరు మారయ్య, ముత్యాల శ్రీను, జిల్లపెల్లి మంగ, జిల్లపెల్లి లింగమ్మ, నల్లబోతు స్వామి, తదితరులు పాల్గొన్నారు.







## చిన్నారికి న్యాయం చేయాలి.. నిందితుడికి కఠిన శిక్ష "విధించాలి

### చిన్నారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి.. హిందూ వాహిని

నల్లగొండ బ్యూరో, జూన్ 17 (వార్తా వేదిక సూర్య )



హిందూ వాహిని ఆధ్వర్యం లో 12 ఏళ్ల హిందూ బాలిక ను మహమ్మద్ గౌస్ అనే ముస్లిం వ్యక్తి, చిన్నారి పై మానభంగం చేసి, హత్య ప్రయత్నం చేసి మూడంతస్తుల భవనం పై విసిరి పారేశాడు. నిందితున్ని వెంటనే ఎన్కౌంటర్ చేయాల్సిందిగా హిందూ వాహిని జిల్లా సంయోజకత తరాల నరేష్ కోరడం జరిగింది. ముఖ్యంగా ఈరోజు హిందూ సమాజంలో లవ్ జిహాద్ పేరు మీద ఎన్నో అగత్యాలు జరుగుతున్నాయి. హిందూ బాలికల పైన హిందూ మహిళల పైన కుట్రపూరితంగా ఒక పథకం ప్రకారం దాడులు చేసి వారి లోపర్చుకొని వాళ్ళ జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారు. ఇది మునుముందు దీనిపై చాలా కఠినంగా నేటి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి అదేవిధంగా సమాజంలో హిందువులు కులాలకు, పార్టీలకు అతీతంగా హిందూ సమాజాన్ని జాగ్రత్తలు చేసుకోవడానికి కాపాడుకోవడానికి కంకణం కట్టుకోవాలి అలాగే ఇయాల కుల సంఘాలు పేరు చెప్పుకొని తిరిగే బడా బాబులు అందరు కూడా వారి కులంలో ఉన్న మహిళలు కూడా కాపాడుకోలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ఆ సంస్థలో ఉండి కూడా నిరుపయోగము కాబట్టి దేశం లో జాతీయభావం దేశపట్ల గౌరవంతో ఉన్నప్పుడు మాత్రమే హిందువులు సంఘటితం కావడం జరుగుతుంది. ఆ విధంగా ప్రయత్నం చేయాలి హిందూ బాలికల పైన మహిళల పైన ఎటువంటి అత్యాచారం చేయాలంటే ఒంట్లో వణుకు పుట్టాలి. కాబట్టి హిందువులు సంఘటితమై ఒక్కసారి గర్జించి కొట్లాడితే పునుముందు భవిష్యత్తులో హిందూ బాలికల వైపు చూడాలన్న వారిని ముట్టుకోవాలన్న భయం పుట్టే విధంగా చట్టాలను తీసుకురావాలి. అదేవిధంగా హిందూ సమాజంలోని యువకులు పెద్దవాళ్లు ఆ విధంగా కంకణం కట్టుకొని పని చేయాలని కోరారు. ఇదే విధంగా మునుముందు హిందూ బాలికలపై ఎటువంటి దురచారాలు చేసిన,అత్యాచారాలు చేసిన, మానభంగాలు చేసిన దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని గుర్తు చేస్తున్నాము. చిన్నారికి న్యాయం చేయాలని, నిందితుడికి కఠిన శిక్ష "విధించాలని డిమాండ్ చేశారు. చిన్నారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి, అమ్మాయి కుటుంబానికి కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలి. ఆమె హెల్త్ బుల్ టెన్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేసారు.

## నాలుగేళ్లుగా అత్తతో సంబంధం.. చివరకు కోర్టులో పెళ్లి చేసుకున్న వ్యక్తి

లక్నో: పెళ్లైన వ్యక్తికి తన అత్తతో సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో నాలుగేళ్ల తర్వాత వారిద్దరూ వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. తమ ఇళ్ల నుంచి పారిపోయి కోర్టులో పెళ్లి చేసుకున్నారు. (ఝఅ ఝతీతీఅవం ఎశ్రీపవతీ-అఅ-శ్రీఖఎ) ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ దేహత్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్బర్‌పూర్ ప్రాంతానికి చెందిన వ్యక్తికి నాలుగేళ్ల కిందట ఒక మహిళతో పెళ్లి జరిగింది. అయితే భార్య తల్లి అయిన అత్త, అతడి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. దీంతో నాలుగేళ్లుగా రహస్యంగా తమ సంబంధాన్ని వారిద్దరూ కొనసాగించారు.

కాగా, నాలుగేళ్లుగా ఆ వ్యక్తి, అత్త మధ్య అనుబంధం మరింత బలపడింది. ఈ నేపథ్యంలో వారిద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించారు. చివరకు తమ ఇళ్ల నుంచి పారిపోయి కోర్టులో వివాహం చేసుకున్నారు. కోర్టు రిజిస్టర్ మ్యారేజ్‌కు సంబంధించిన ధృవీకరణ పత్రంతో వారిద్దరూ ఒక వీడియో విడుదల చేశారు.ఎఎ డ ఎఅఎవశీ

మరోవైపు తామిద్దరం పరస్పర అంగీకారంతోనే పెళ్లి నిర్ణయం తీసుకున్నామని, తమను ఆశీర్వదించాలని ఆ జంట కోరారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో



వారి పెళ్లిపై సోషల్ మీడియాలో విస్తృత చర్చకు దారి తీసింది.

# ఉప్పలయ్య గౌడ్‌ని సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల



**ఆత్మకూరు (ఎం), జూన్ 17, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బీర్ల ఫౌండేషన్ ఆత్మకూర్ ఇంచార్జ్ బత్తిని ఉప్పలయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాలువాతో సన్మానించి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేకుండా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బత్తిని ఉప్పలయ్య గౌడ్ ని అభినందించారు. భవిష్యత్తులో తప్పకుండా ఉన్నత స్థాయిలో ఉండాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి ,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు,

మండల ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు దయ్యాల శ్రీనివాస్ తండ నరసింహ ఆంబోజు శంకరయ్య అంజయ్య చలమయ్య నోముల వెంకటరెడ్డి ,కందడి దశరథ రెడ్డి, ఎద్దు వెంకటేశ్వర్లు ,దొంతర బోయిన భాస్కర్, యుగంధర్ కోరే మల్లేష్ , రంగస్వామి అంబటి కిరణ్ ఎలగందుల శ్రీనివాస్ ఉగ్గ నరేష్,సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల మహేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిత్తర్ల అనిల్ ఎన్ఎస్యూఐ అధ్యక్షులు లోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర భగ్నం

- నల్లగొండలో ఎన్టీఆర్ విగ్రహం దహనం కేసును ఛేదించిన జిల్లా పోలీసులు
- ఇద్దరు నిందితుల అరెస్టు -- కారు, సెల్‌ఫోన్లు స్వాధీనం
- సీసీటీవీ ఆధారాలతో నిందితులను గుర్తించిన నల్లగొండ పోలీసులు
- ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండ టౌన్,జూన్ 17,వార్త వేదిక సూర్య**

నల్లగొండ పట్టణంలో జూన్ 6వ తేదీ తెల్లవారుజామున చోటుచేసుకున్న ఎన్టీఆర్ విగ్రహం దహనం ఘటనను నల్లగొండ టూ టౌన్ పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి సామాజిక ఉద్రిక్తతలను సృష్టించాలనే ఉద్దేశంతో ఈ ఘటనకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ వెల్లడించారు. నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఎన్.జి. కళాశాల సమీపంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి తగులబెట్టిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై మున్సిపల్ 48వ వార్డు అధికారి బుజనూరి స్వప్న ఫిర్యాదు మేరకు నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నం.232/2026 కింద దీచీూ సెక్షన్లు 326(ఫ్), 196, 126(2), 324(4), 292 మరియుౖాణౖరా ాూఫ్-1984 సెక్షన్-4 ప్రకారం నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు డీఎస్పీ కె శివరాం రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. నల్లగొండ సీసీఎస్, టూ టౌన్ పోలీసుల సంయుక్త బృందాలు సంఘటన స్థలం పరిసర ప్రాంతాల్లోని వందలాది గంటల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించాయి. అనుమానాస్పద వాహనాల కదలికలు, సాంకేతిక ఆధారాలు, ప్రయాణ వివరాలను విశ్లేషిస్తూ నిందితుల జాడను కనుగొన్నారు. ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలను లక్ష్యంగా చేసుకుని వాటిని ధ్వంసం చేయాలని ప్రణాళిక రూపొందించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కుట్రలో భాగంగా మొదట నల్లగొండలోని ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎంపిక చేసుకుని, సంఘటనకు ముందు అక్కడి పరిస్థితులను పరిశీలించి, దాడికి సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేసినట్లు దర్యాప్తులో బయటపడింది.జూన్ 6వ తేదీ తెల్లవారు జామున సుమారు 3:45 గంటల సమయంలో నిందితులు పాలకురి అశోక్ కుమార్ గౌడ్‌కు చెందిన బలెనో కారు నంబర్ ూా-07-ఞ-2430లో నల్లగొండకు చేరుకున్నారు.




ముందస్తుగా తెచ్చుకున్న రెండు పాత బెడ్‌షీట్లను ఎన్టీఆర్ విగ్రహంపై కప్పి, ఒక లీటర్ పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటన ద్వారా ప్రజల్లో ఆగ్రహం, ఆందోళన రేకెత్తించి ప్రజల మధ్య ఉద్రిక్త పరిస్థితులు సృష్టించాలనే కుట్ర పన్నినట్లు పోలీసులు గుర్తించారు.ఈ కేసులో నిందితులైన పాలకురి అశోక్ కుమార్ గౌడ్ (45), ప్రైవేట్ లెక్చరర్, చైతన్యపురి, హైదరాబాద్ మరియు ఎలుకంటి ప్రణీత్ (23), ప్రైవేట్ ఉద్యోగి, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లాలను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి నేరానికి ఉపయోగించిన బలెనో కారు మరియు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డిజిటల్ ఆధారాలను సైతం పోలీసులు విశ్లేషిస్తున్నారు.ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. సామాజిక శాంతి, సామరస్యాలను దెబ్బతీసే కుట్రలను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ఇటువంటి ఘటనలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్టు చేసిన డీఎస్పీ కె. శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ ఎస్. రాఘవరావు, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్లు డి. చంద్రశేఖర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, రూరల్ ఎస్ఐ డి. సైదాబాబు, హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, సీసీఎస్ సిబ్బంది పుష్పగిరి, శివరాజు, సాయి, నరేశ్, నాగార్జున, కమల్, టూ టౌన్ సిబ్బంది బాలకోటి, షకీల్, శంకర్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలో జోరు అందుకున్న అడ్మిషన్లు.



**మోత్కూరు, జూన్ 17 ( వార్తా వేదిక సూర్య):** నూతన విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అమావాస్య మంగళవారం అంటూ ప్రజలల్లో ఉన్న మూఢనమ్మకాలకు గత రెండు రోజులుగా రాని విద్యార్థులు బుధవారం అధిక సంఖ్యలో వచ్చారు. అదే సందర్భంలో నూతన ప్రవేశాలు కూడా జోరందుకున్నాయి. బుధవారం ఒక్కరోజే సుమారు 30 మంది విద్యార్థులు మోత్కూరు ప్రాథమిక పాఠశాల, వివిధ ప్రైవేట్ పాఠశాలల నుండి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు పొందారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అరవింద రాయుడు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలదీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే విశాలమైన వసతులు ఉండటంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించే విధంగా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పి.రాములు జి.మల్లేశం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇండ్ల రాంప్రసాద్, తొౌర్ర ఉప్పలయ్య, మేకల శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతా రామాంజనేయ, చంద్రమౌళీశ్వర దేవాలయ 21వ వార్షికోత్సవం



**దేవరకొండ జూన్ 17, (వార్త వేదిక సూర్య):-** కొండమల్లేపల్లి పట్టణంలోని చౌరస్తాలో గల ప్రముఖ దేవాలయం శ్రీ సీతారామాంజనేయ, చంద్రమౌళీశ్వర దేవాలయం 21వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అయిదున్నర గంటలకు సుప్రభాత సేవా కార్యక్రమంతో మొదలుపెట్టారు. దేవతామూర్తులకు అభిషేకం చేసి పూలమాలలతో దివ్యాంగ సుందరంగా అలంకరణ చేశారు. అనంతరం ప్రముఖ పురోహితులు పాల గణపతి శర్మ,పాల సదాశివశర్మ,ధేరం జయప్రకాష్ శర్మలు గణపతి,రుద్ర,రామతారక,నవగ్రహ, సర్వదేవత హోమాలు నిర్వహించారు. ఈ పవిత్ర హోమ కార్యక్రమంలో బొడిగ సాంబశివ గౌడ్ లలిత, బొడిగ శంకర్ గౌడ్ లక్ష్మీ శ్రీ,చెట్లపల్లి శ్రీనివాస్ ఇందిర, రావుల సత్యనారాయణ కొండలమ్మ, ఏరుకొండ రాము లలిత దంపతులు కూర్చున్నారు. హోమంలో కూర్చున్న అయిదుగురు దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసునూరు యుగంధర్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నీల లక్ష్మయ్య,కోశాధికారి మైల బుచ్చిరెడ్డి, నాయిని రమేష్ రెడ్డి, నాయని సుభాష్ రెడ్డి, బచ్చు వెంకటేశ్వర్లు, రాచమల్ల నరసింహ, బూడిద వెంకటయ్య, నూతనగంటి ఈశ్వర్, వింజమూరు సత్యనారాయణ, కుంభం ముత్యపు రెడ్డి, నీల విజయ్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు

# మూతపడిన 'తేర్యాల' పాఠశాల పునఃప్రారంభం

- ప్రారంభించిన డీఈఓ బొల్లారం బిక్షపతి

**మోటకొండూరు/వార్త వేదిక సూర్య :-** విద్యార్థులు లేక మూతపడిన మోటకొండూరు మండలంలోని తేర్యాల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు విద్యాశాఖ మళ్లీ జీవం పోసింది. బుధవారం ఈ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ( బొల్లారం బిక్షపతి లాంఛనంగా పునఃప్రారంభించారు.



**ప్రభుత్వ బడుల్లోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు - డీఈఓ**

ఈ సందర్భంగా డీఈఓ బిక్షపతి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యంత నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. గ్రామంలోని విద్యార్థులందరూ ప్రభుత్వ బడిలోనే చదువుకుని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పిస్తామని ఈ సందర్భంగా డీఈఓ హామీ ఇచ్చారు.

**మరో ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించండి - సర్పంచ్**

గ్రామ సర్పంచ్ మంత్రి లతా స్వామి మాట్లాడుతూ..



గ్రామంలోని విద్యార్థులం దరూ ఇకపై మన పాఠశాలకే వస్తారని విద్యాశాఖ అధికారులకు భరోసా ఇచ్చారు.

రాబోయే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలకు మరో ఇద్దరు ఉపాధ్యాయులను అదనంగా కేటా యించాలని ఆమె డీఈఓను కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ మోర బాలగంగాధర్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ బాజ మోహన్, గ్రామ పాలకవర్గం, పాఠశాల ఉపాధ్యాయిని మణెమ్మ, సీఆర్పి సత్తిరెడ్డి తదితరుల తో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎరువులు విత్తనాల కొనుగోలులో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**మోత్కూరు, జూన్ 17 ( వార్త వేదిక సూర్య):** రైతులు ఎరువులు, విత్తనాల కొనుగోలు సమయంలో బస్తాలపై ఉన్న గడువు తేదీని పరిశీలించి తర్వాతనే కొనుగోలు చేయాలని డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షులు గుమిడెల్లి పరుశురాములు కోరారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులకు సంబంధించిన బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. దుకాణాల్లో నకిలీ విత్తనాలు, ఎరువులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

నకిలీ విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేసి మోసపోయిన రైతులు ఎవరైనా ఉంటే డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘానికి సమాచారం అందించాలని, ఆయా రైతులకు తగిన పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన సలహాదారులు అన్నందాసు మత్స్యగిరి, సంఘం సభ్యులు కొప్పుల సత్యనారాయణ, ముక్కెర్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
గురువారం జూన్ 18, 2026
సంపుటి : 2, సంచిక : 29
Follow:




# మహిళా సాధికారతలో పురుషుల పాత్ర అత్యంత కీలకం

**- రాయిపల్లిలో 'నీడ్స్' సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**

**యాదాద్రి/వార్త వేదిక సూర్య :-** ఆత్మకూర్ మండలంలోని రాయిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం (17-06-2026) మహిళా సాధికారతలో పురుషుల పాత్ర అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బోస్కో సేవా కేంద్రం సౌజన్యంతో, "నీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న తెలంగాణ కోఆర్డినేటర్ అర్కల శిరీష మాట్లాడుతూ.. పసిప్రాయంలోనే లైంగిక క్షోభకు గురవుతూ, సాధికారత ముసుగులో నలిగిపోతున్న నారీ లోకానికి పురుషులు అండగా నిలవాలని, ప్రతి ఒక్కరూ వారికి పూర్తి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. మంచి పరిసరాలు విద్య అభివృద్ధి సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ..

సమాజంలో మహిళా సాధికారత అనేది కేవలం మహిళల బాధ్యత మాత్రమే కాదని, ఇందులో పురుషుల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. పురుషులు తమ ఆలోచనా విధానాన్ని మార్చుకుని.. కుటుంబంలో, ఉద్యోగాల్లో మరియు సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధించినట్లు అవుతుందని ఆయన వివరించారు. ఈ సదస్సులో రాయిపల్లి సర్పంచ్ ఇంద్రాల అంజయ్య, జట్ట శ్రీశైలం, ఎం. సిద్దయ్య, రామకృష్ణ, శ్రీనివాస్, ధనంజయ, అంజయ్య, సత్తయ్య, రామ నరసయ్య, ఉప్పలయ్య, దశరథ, మల్లయ్య, విట్టల్, రవి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయండి



**మోత్కూరు, జూన్ 17 (వార్తా వేదిక సూర్య ):** వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20, 21, 22 తేదీలలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి తెలిపారు. బుధవారం ఈ మహాసభలను పురస్కరించుకొని స్థానిక సుందరయ్య కాలనీలో వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సభలలో చర్చించనున్నట్లు చెప్పారు. ఈ మహాసభలకు ముఖ్య అతిధులుగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ, జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, జిల్లా, మండల నాయకులు మెతుకు అంజయ్య, కందుకూరి నర్సింహ్మా, రెండు లక్షలు, కందుకూరి అంజమ్మ, సత్తమ్మ, లక్ష్మి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు శంకరమ్మ**

**మోత్కూరు, జూన్ 17 ( వార్త వేదిక సూర్య) ;** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు ప్రతి ఒక్కరూ కృషి రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కాసోజు శంకరమ్మ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పొడిచేడు గ్రామంలో ఆ గ్రామానికి వచ్చిన ప్రైవేట్ పాఠశాలల బస్సులను రెండోరోజు సర్పంచ్ జిట్ట సైదులు ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతులు,నాణ్యమైన బోధన అందుబాటులో ఉన్నప్పటికీ కొంతమంది ప్రజలు ప్రైవేట్ పాఠశాల మాయజాల ప్రచారానికి ఆకర్షితులవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాల చదివిన వారే నేడు అనేక శాఖలలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, రాజకీయంగా



అనేక పదవులలో ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయిస్తుందని , ప్రభుత్వ పాఠశాలలు మూత పడితే గ్రామాల విద్య వ్యవసకే దెబ్బతింటుందని, అలాకాకుండా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే ప్రయత్నం తిప్పికొట్టాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలను తమ గ్రామానికి రానివ్వద్దని గ్రామసభ ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయానికి రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాలంటే రాష్ట్రంలో అన్ని గ్రామాలు చైతన్యవంతులు కావాలని అందుకు పొడిచేడు గ్రామం చూపిస్తున్న చొరవ ఇతర గ్రామాలకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమ ంలో వార్డు సభ్యులు ఈసీ బీరుమల్లు, కాటేపల్లి లింగమ్మ, రామ నర్సయ్య, ఏనుగు మత్స్యగిరి, కడమంచి వెంకటేష్, కడమంచి రాంబాబు, ఉదయ్ కుమార్, దామోదర్, సైదులు, వెంకన్న, మధు, రాకేష్, ఉమేష్, నజీర్, యాకూ, కృష్ణ ,నరేష్ ,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సంస్థలు సభ్యులుగా చేరాలి




**మోత్కూరు, జూన్ 17 (వార్తా వేదిక సూర్య) :** అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ నైన రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యులుగా చేరాలని ఆ సొసైటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి కోరారు బుధవారం మోత్కూరు తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశమయ్యారు.. రాష్ట్ర గవర్నర్ సూచనలతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాలతో జిల్లాలో అన్ని మండలాల నుంచి ప్రభుత్వ ఉద్యోగులు ప్రధానంగా రెవిన్యూ,, మండల పరిషత్ తదితర శాఖల ఉద్యోగులు రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకొని ,స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వానికి అనుబంధంగా ఉన్న ఏకైక స్వచ్ఛంద సేవా సంస్థ రెడ్ క్రాస్ అని రాష్ట్రస్థాయిలో గవర్నర్ జిల్లా స్థాయిలో కలెక్టర్ మండల స్థాయిలో తహసిల్దార్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు రెడ్ క్రాస్ లో సభ్యత్వం తీసుకోవడంతో పాటుగా వారి ద్వారా కొంత సభ్యత్వం చేర్పించాలని కోరారు. సభ్యులుగా చేరిన వారు అరటిక రాసిన నిర్వహించే స్వచ్ఛంద కార్యక్రమాలలో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం తహశీల్దార్ జ్యోతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ద్వారా 300 మందిని సభ్యత్వంగా చేర్పించాలన్న లక్ష్యాన్ని తమకు నిర్దేశించారని, సిబ్బంది సహకరించి స్వచ్ఛందంగా సేవ చేయాలనుకునే వారిని రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ నాయక్ ఆర్ ఐ సుమన్ , రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్ ఎస్ ఎన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా పాఠశాల నిర్వహిస్తున్న వలిగొండ శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

**- ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్**

**వలిగొండ:జూన్ 17(వార్తా వేదిక సూర్య )** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాల ముందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బయటాయించి ధర్నా నిర్వహించి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పులమ శాంతి కుమార్ ఎల్లంకి మహేష్ సంయుక్తంగా మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలకు బిల్డింగ్ పర్మిషన్ లేకుండా పాఠశాలకు ఉండవలసిన అనుమతులు ఏమి లేకుండా ఫైర్ సేఫ్టీ పాటించకుండా విద్యార్థుల ను విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పాఠశాల ప్రిన్సిపల్ ను పర్మిషన్ సంబంధించి వివరాలు అడగగా సమాధానం ఇవ్వకపోవడంతో సంబంధిత ఎంఈఓ ని ఫోన్లో వివరణ కోరగా పర్మిషన్ సంబంధించి ఇంకా అప్రూవల్ ఇంకా కాలేదని ఆయన అని వార



న్నారు. పాఠశాలకు ఆట స్థలం లేకుండా, ఇరుకు గదులలో నిర్వహి స్తూ విద్యార్థులను బందీలు లాగా ఉంచుతు న్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు పక్కనే భీమలింగం కత్వ కాలువ ఉందని విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకా శాలు ఎక్కువగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీ చైతన్య తో పాటు మండల ంలోని ప్రైవేట్ పాఠశాలలన్నీ విచ్చలవి డిగా పుస్తకాలు యూనిఫామ్ తదితర వస్తువుల పేరుతో ఫీజులు దోపిడి చేస్తున్నారని ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ ఎఫ్ ఏఐవైఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామ న్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు ఇష్టం ఉన్నట్లుగా ఫీజులను వసూలు చేస్తూ పుస్తకాలను విక్రయిస్తున్నారని వారిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ ంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహ చారి,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సూరారం కళ్యాణ్, ఏఐవైఎఫ్ మండల సమితి సభ్యులు కనకబోయిన నందు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరులో కోర్టు ఏర్పాటు చేయాలి

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు, జూన్ 17 ( వార్తా వేదిక సూర్య:** మోత్కూరులో కోర్టు ఏర్పాటు కోసం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తీవ్రంగా కృషి చేస్తున్నారు బుధవారం ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ కు స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ మోత్కూరులో కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మోత్కూరు, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, గుండాల మండలాల ప్రజలు కోర్టుకు వెళ్లాలంటే రామన్నపేట,భువనగిరి, ఆలేరు,కోర్టులకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మోత్కూరులో కోర్టు ఏర్పాటు చేసినట్లయితే ఇక్కడి ప్రజలకు మంచి సౌకర్యంగా ఉంటుందన్నారు. మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు (ఎం) గుండాల మండలాలకు సంబంధించి కోర్టులలో సుమారు 1600 కేసులు పెండింగ్ లో ఉన్నాయని,600 కేసులు ఉంటేనే కోర్టు ఏర్పాటు చేస్తారని తెలిపారు. గతంలో మోత్కూరు మండలం సమితి కేంద్రంగా ఉందని తెలిపారు. మోత్కూరు లో కోర్టు ఏర్పాటు చేస్తే మోత్కూరు అనుసంధానంగా ఉన్నా మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని,ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సామేల్ అన్నారు. ఈ విషయాన్ని హైకోర్టు రిజిస్టార్ వివరించగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.త్వరలోనే మోత్కూరులో కోర్టు ఏర్పాటు జరుగుతుందని సామేల్ ఆశాభావం వ్యక్తం చేశారు.









Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**